# 11. మాణిక్యవీణ

– విద్వాన్‌విశ్వం

## పాఠ్యాంశంలోని ముఖ్యాంశాలు

★ మంత్రాలతో చింతకాయలు రాలనట్టే పద్యం ధాటికి చింతలు(బాధలు) దూరం కావు.

★ యంత్రాలతో జబ్బులు తగ్గనట్టే మాయమాటలతో సామాజిక సమస్యలు తొలగిపోవు.

★ వాస్తవమైన కార్యచరణ, నిబద్ధత, అంకితభావంతోనే సామాజిక సమస్యలు పరిష్కారమవుతాయి.

★ కడుపులోని క్యాన్సర్‌లా సామాజిక అసమానతలనే రోగాలు కళ్ల ముందు కనిపిస్తూ కలవర పెడుతున్నాయి.

★ శాస్త్రసాంకేతిక (ప్రగతితో) సమానంగా సామాజిక జీవనశైలి ఎదగడం లేదు.

★ మానవుడు ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకుని కళాభిరుచిని పెంపొందించుకున్నాడు.

★ చక్రం, లిపి కనుక్కున్న రోజులు, నిప్పును కనుక్కున్న రోజు, తప్పటడుగుల నుంచి ఉన్నత నృత్యాలు చేసిన రోజు – ఇవన్నీ గొప్ప రోజులు.

★ కవితలూ, కళలు, విజ్ఞానం, ప్రజ్ఞానం మానవ జీవితంలో కలగలిసిపోయి పెనవేసుకున్నాయి.

★ ఆదిమ దశ నుంచి ఆధునిక దశ వరకూ మనిషి చేసిన ప్రయాణంలో ప్రతి అంశం ఎంతో అపూర్వమైంది.

★ చిన్న మానవుడు కళలు, విజ్ఞానకాంతులతో జీవన ప్రయాణంలో నేల నుంచి నింగికెగిరి శాశ్వతుడు అయ్యాడు.

★ కళలు, కవితలను ఆలంబనగా చేసుకుని మానవుడు తన అలసటను, యాంత్రికతను దూరం చేసుకున్నాడు.

★ మనిషి కాలగర్భంలో కలిసినా అతడి మేధలోంచి పుట్టిన కళ, కవిత్వం, విజ్ఞానం సకల మానవాళికీ దిశానిర్దేశం చేస్తాయి.

## పరీక్షలో రాదగిన ప్రశ్నలు

1. 'మాణిక్యవీణ' కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.
2. విద్వాన్ విశ్వం గురించి రాయండి.
3. 'కళలూ, కవితలూ పెనవేసుకోవడం' అనే వాక్యాన్ని సమర్థిస్తూ రాయండి.
4. మీ చుట్టూ ఉన్న పరిసరాల్లో, మానవ జీవితంలో కలిగిన మార్పులను అభివృద్ధిని వర్ణిస్తూ పదిపంక్తులు తక్కువ కాకుండా ఒక కవితను రాయండి.



www.eenadupratibha.net

## పరీక్షలో రాదగిన భాషాంశాలు

**1. కింది జాతీయాలను ఏయే సందర్భాల్లో ప్రయోగిస్తారో తెలిపి సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

అ) మంత్రాలకు చింతకాయలు రాలడం.

ఆ) మిన్నందుకోవడం

**2. కింది పదాలకు అదే అర్థం వచ్చే మరో రెండు పదాలు రాయండి.**

అ) మిన్ను : ఆకాశం, నింగి

ఆ) తాండవం : నాట్యవిశేషం, ఉద్ధత నృత్యం

**3. ప్రకృతి వికృతులను గుర్తించండి.**

అ) భాష – బాస

ఆ) కవితలు – కైతలు

ఇ) విజ్ఞానం – విన్నాణం

**4. విడదీసి సంధి సూత్రం రాయండి.**

అ) తెల్లందనము -> తెల్ల + తనము -> నుగాగమ సంధి

**నుగాగమ సంధి సూత్రం:** ఉదంత గుణవాచకములకు 'తనము' పరమైనప్పుడు 'నుగాగమం' వస్తుంది.

**కింది వాక్యంలోని అలంకారాన్ని వివరించండి. సమన్వయం చేయండి.**

**1.** రాజు కువలయానందకరుడు

**జ:** పైవాక్యంలో 'శ్లేష' అలంకారం ఉంది.

**శ్లేషాలంకారం:** నానార్థాలతో ఉండే అలంకారాన్ని 'శ్లేషాలంకారం' అంటారు.

**సమన్వయం:** పై వాక్యంలో 'రాజు' అనే పదానికి రెండు నానార్థాలు ఉన్నాయి.

రాజు = చంద్రుడు, ప్రభువు.

'కువలయం' అనే పదానికి నానార్థాలు; కువలయం = కలువ, భూమి

నానార్థాలతో వాక్యాలు చేస్తే

1) చంద్రుడు కలువలను సంతోషపరుస్తాడు

www.eenadupratibha.net
www.eenadupratibha.net

2) ప్రభువు భూమిని పాలించి ఆనందపరుస్తాడు

**సూక్తి :** విద్యాదదాతి వినయం

వినయాద్యాతి పాత్రతామ్

పాత్రాత్వార్ధనమాప్నోతి

ధనాద్ధర్మం తతఃసుఖమ్

– హితోపదేశం

**భావం:** విద్య వల్ల వినయం, వినయం వల్ల యోగ్యత, యోగ్యత వల్ల ధనం, ధనం వల్ల దానం, దానం వల్ల సుఖం లభిస్తాయి.

**రచయిత: పి. అంజాగౌడ్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net